# జనమే బలం..

- బీఆర్‌ఎస్ అభ్యర్థులకు పెరుగుతున్న మద్దతు
- గ్రామగ్రామాన ఏకగ్రీవ తీర్మానాల వెల్లువ
- భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టీకరణ
- తాజాగా స్పీకర్ పోచారం, మంత్రి వేముల, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి, జీవన్‌రెడ్డికి మద్దతుగా తీర్మానాలు



ముచ్కూర్‌లో ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేస్తున్న రజక సంఘం సభ్యులు

భీమ్‌గల్/డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/వర్ని/నందిపేట్/ఆర్మూర్, అక్టోబర్ 2 : బీఆర్‌ఎస్ అభ్యర్థులకు మద్దతుగా గ్రామాల్లో తీర్మానాలు వెల్లువెత్తుతున్నాయి. సబ్బండ వర్గాలు అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ వెంటే ఉంటామంటూ ముక్త కంఠంతో నినదిస్తున్నారు. తాజాగా భీమ్‌గల్ మండలంలోని మెండోరా విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన 36 కుటుంబాలు, గౌడ సంఘానికి చెందిన 40, ముచ్కూర్ రజక సంఘానికి చెందిన 65 కుటుంబాలు మంత్రి వేముల వెంటే ఉంటామంటూ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, జడ్పీటీసీ చౌట్‌పల్లి రవికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కుల సంఘాల సభ్యులు మాట్లాడుతూ మునుపెన్నడు లేసి విధంగా మండలాన్ని అభివృద్ధి చేసిన మంత్రి వేములకు అండగా ఉంటామని, రాబోయే న్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రాజేందర్, బండి జ్యోతి, ఉపసర్పంచులు జలంధర్,భూమేశ్వర్ బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రాంచందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని రూరల్ మండలంలోని రాంపూర్ గ్రామ శాలివాహన కుమ్మరి సంఘ సభ్యులు స్పష్టం చేశారు. సోమవారం బాజిరెడ్డి గోవర్ధన్‌కు తీర్మాన కాపీని అందజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి ఆయనకు భారీ మెజారిటీ దక్కేలా గ్రామగ్రామాన తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ పోతర్ల సుజాతా రవి, శాలివాహన సంఘం అధ్యక్షుడు పోతుగంటి గంగాధర్, కార్యదర్శి పెద్ద భూమన్న, కోశాధికారి గంగానర్సయ్య, స్వరూప, శ్రీకాంత్, రజిత, గంగాసాయిలు, శ్రీధర్ తదితరులున్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని చింతలూర్ గ్రామ గంగపుత్ర సంఘానికి చెందిన 23 కుటుంబాల సభ్యులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వెన్నంటే ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుకన్యా ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**స్పీకర్‌కు మద్దతుగా**

వర్నిలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డికి సోమవారం మండల కేంద్రంలోని పలు కుల సంఘాల వారు ఏకగ్రీవ తీర్మానాలు అందజేశారు. మండల కేంద్రం లోని వడ్డెర, ముదిరాజ్, ఆర్యవైశ్య సంఘం, గౌడ కులస్తులు, విశ్వ బ్రాహ్మణులు, నాయీబ్రహ్మణులు, మున్నూరు కాపు కులస్తులతో పాటు జలాల్‌పూర్ గ్రామానికి చెందిన గూండ్ల కులస్తులు ఏకగ్రీవ తీర్మానాలను అందజేశారు.

**జీవన్‌రెడ్డికి మద్దతుగా..**

నందిపేట మండలంలోని వెల్మల్ గ్రామంలోని రెండు మున్నూరుకాపు సంఘాలు బీఆర్‌ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు సోమవారం ప్రకటించాయి. బైనవారి పంత, అయిలి వారి పంత రెండు సంఘాలు ఈ మేరకు తీర్మానాలు చేశాయి.

రాబోయే ఎన్నికల్లో ఆర్మూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఆశన్నగారి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామానికి చెందిన మాదిగ సంఘానికి చెందిన 60 కుటుంబాలు బీఆర్‌ఎస్ తమ పూర్తి మద్దతు తెలుపుతూ సోమ వారం ఏకగ్రీవ తీర్మానం చేశాయి.



ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న ఆర్మూర్ మండలం ఇస్సాపల్లికి చెందిన మాదిగ సంఘం సభ్యులు

# నేడు జిల్లాలో ప్రధాని మోదీ పర్యటన

## మీడియాపై ఆంక్షలు...

నిజామాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : నిజామాబాద్ జిల్లాలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఇందు కోసం రెండు వేర్వేరు సభలను నిర్వహిస్తున్నారు. ఒకటేమో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.8,021 కోట్లతో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం చేస్తోన్న సభ కాగా మరోటి బీజేపీ ఆధ్వర్యంలో రాజకీయ సభ జరుగుతుంది.ఒకే మైదానంలో రెండేసి సభలను ఏర్పాట్లు చేస్తుండగా ఈ సభల కవరేజీకి మీడియాకు ఎస్పీజీ, ఎన్‌ఎస్‌జీ బలగాలు ఆంక్షలు పెట్టాయి. మీడియా కెమెరాలకు పర్మిషన్ లేదంటూ మెసేజ్‌లు సైతం విడుదల చేశాయి. మోడీ ప్రసంగాన్ని దూరదర్శన్ ద్వారానే చూసుకోవాలంటూ సూచనలు సైతం ఇచ్చారు. కేవలం మీడియా ప్రతినిధులకే ప్రతి మీడియా సంస్థ నుంచి ఒక్కరికే పాస్‌లు అందిస్తున్నారు. మిగిలిన వారంతా సభలకు వెలుపలే కాపు కాయాల్సిన దుస్థితి ఏర్పడనున్నది. సాయంత్రం 5గంటలకు వచ్చిన దారిలోనే హెలికాప్టర్‌లో బీదర్‌కు మోదీ తిరుగు పయనం కానున్నారు.

# రైతులను మళ్లీ మోసం చేసేందుకే పసుపు బోర్డు ప్రకటన

## రైతు నాయకుడు కోటపాటి నర్సింహానాయుడు



పసుపు బోర్డ్‌పై గతంలో ప్రధానిని కలిసిన కోటపాటి నర్సింహనాయుడు(ఫైల్)

ఆర్మూర్, అక్టోబర్2: ప్రధాని నరేంద్రమోదీ పసుపు బోర్డు ప్రకటన ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే అని, మరో సారి రైతులను మోసంచేసేందుకు కుట్రకు తెరలేపారని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, రైతు నాయకుడు కోటపాటి నర్సింహనాయుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయాలంటే పార్లమెంట్‌లో చట్టసవరణ చేయాలని పేర్కొన్నారు. 1986లో పార్లమెంట్ ద్వారా చట్టమైన స్పైసస్ బోర్డులో భాగంగా ఉన్న పసుపునకు బోర్డు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేక చట్టం చేయాలని ప్రధాని మోదీకి తెలియదా అని ప్రశ్నించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఇటీవల నిర్వహించిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బోర్డు కోసం ఎందుకు పసుపు బిల్లు పెట్టలేదని నిలదీశారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను మభ్య పెట్టవద్దని పేర్కొనారు.

# అయ్యో 'పాప'ం

- షాపింగ్ మాల్‌లో విద్యుత్ షాక్‌తో చిన్నారి మృతి
- యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ
- మృతదేహంతో ఆందోళన




షాపింగ్ మాల్ ఎదుట బాలిక కుటుంబ సభ్యులు, స్థానికుల ఆందోళన

నందిపేట్, అక్టోబర్ 2 : మండల కేంద్రంలో తండ్రితో కలిసి షాపింగ్ మాల్‌కు వెళ్లిన చిన్నారి చాక్లెట్ కోసం ఫ్రిడ్జిని తెరిచే క్రమంలో షాక్ తగిలి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. వివరాల ఇలా ఉన్నాయి.. నవీపేట్ మండల కేంద్రానికి చెందిన గూడూరు రాజశేఖర్ తన కుటుంబంతో కలిసి నందిపేట్‌లో ఉండే అత్తగారింటికి ఆదివారం వచ్చారు. సోమవారం ఉదయం స్వగ్రామానికి వెళ్తూ మండల కేంద్రంలోని ఎన్ మార్ట్ షాపింగ్ మాల్‌లో సరుకులు తీసుకునేందుకు కూతురు రిషిత(4)ను తీసుకుని వెళ్లాడు. రాజశేఖర్ వస్తువులు తీసుకుంటుండగా రిషిత ఫ్రిడ్జ్‌లో చాక్లెట్ తీసుకునేందుకు వెళ్లగా కరెంటు షాక్ తగిలింది. దీన్ని తండ్రి గమనించకపోవడంతో కొన్ని సెకన్ల పాటు చిన్నారి ఫ్రిడ్జికి వేలాడింది. కొద్దిసేపటి తర్వాత రాజశేఖర్ గమనించి పాపను ఎత్తుకొని మండల కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానకు అక్కడి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే పాప మృతి చెందింది. మాల్‌లో ఉన్న ఫ్రిడ్జికి సాంకేతిక లోపం ఉన్నప్పటికీ యజమానులు పట్టించుకోకపోవడంతో ఫ్రిడ్జికి కరెంట్ సప్లయి అయ్యిందని ఆరోపణలు వెల్లువెత్తాయి.

**కుటుంబ సభ్యుల ఆందోళన**

కరెంట్ షాక్‌తో పాప మృతి చెందినప్పటికీ మాల్ యజమానులు పట్టించుకోలేదు. తమకేం సంబంధం లేదన్నట్లుగా యథావిధిగా మాల్‌ను తెరిచి ఉంచారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబీకులు పోస్టుమార్టం అనంతరం పాప మృతదేహాన్ని మాల్ ఎదుట ఉంచి 4 గంటల పాటు రాస్తారోకో చేస్తూ ఆందోళన చేపట్టారు. స్థానికులు సైతం మద్దతు తెలపడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్సై రాహుల్, తహసీల్దార్ ఆనంద్‌కుమార్ సంఘటనా స్థలానికి వచ్చి బాధితులను సముదాయించారు. మాల్ యజమానులపై కేసు నమోదు చేయడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**FOR LEASE/RENT**

★1000 Sq.ft కమర్షియల్ స్థలం (గ్రౌండ్ ఫ్లోర్), ఇ.నెం.5-5-255, వివేకానందకాలనీ, ప్రియడిలక్స్ రోడ్, కామారెడ్డి నందు లీజ్/కిరాయికి ఇవ్వబడును. సం॥ 8185975007, 9849567007
NTZ-309190

**WANTED**

★అనఘా షాపింగ్‌మాల్ ఆర్‌పి రోడ్, నిజామాబాద్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) సెక్యూరిటి గార్డ్స్, టైలర్స్ (M/F) కావలెను. ఆసక్తిగలవారు నేరుగా సంప్రదించండి.
NTZ-321171

**CHANGE OF NAME**

★I DUVVAKA RAJASHEKAR S/O DUVVAKA LAXMANNA R/O H.No: 7-20 ,RAMADUGU, DHARPALLY, NIZAMABAD,T.S. CHANGED MY NEW NAME AS **BOMMENA RAJASHEKAR S/O BOMMENA LASMANNA**
NTZ-321138

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.